నూతన కార్యవర్గం ఎన్నిక


డీఈఓ చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ కాపీ అందుకుంటున్న నూతన కార్యవర్గం

నాంపల్లి: తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం (డీఈఓ) యూనిట్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గం మూడేళ్ల పాటు పనిచేస్తుంది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వర్కల సత్యనారాయణ ఎన్నికల అధికారిగా, కార్యదర్శి ఆర్య సతీష్ రాజ్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్ ఆదేశాల మేరకు ఈ ఎన్నికలను నిర్వహించారు. డీఈఓ యూనిట్ అధ్యక్షుడిగా కె.దయాకర్, ఉపాధ్యక్షుడుగా మహేందర్, కార్యదర్శిగా అబ్దుల్ మన్నాన్, సంయుక్త కార్యదర్శిగా మహ్మద్ అల్తాఫ్ హుస్సేన్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ జిల్లా డీఈఓ ఆర్.రోహిణి, ఏడీ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపు పత్రాలు అందుకున్నారు.

'తెలంగాణ ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకొస్తాం'


మాట్లాడుతున్న గడ్డం జ్ఞానేశ్వర్, చిత్రంలో కొండూరు గంగాధర్, లక్ష్మణ్‌రావు, ధన్‌రాజ్

నాంపల్లి: ఏపీలో పనిచేస్తున్న నాల్గవ తరగతి ఉద్యోగులను త్వరలోనే స్వరాష్ట్రానికి తీసుకొస్తామని, ఉద్యోగులు ఎవరూ ఆందోళన చెందొద్దని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్ పేర్కొన్నారు. శనివారం నాంపల్లిలోని గృహకల్ప భవన సముదాయంలోని తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు ప్రసంగించారు. రాష్ట్ర విభజన సమయంలో ఏపీకి వెళ్లిన తెలంగాణ ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నట్లు వివరించారు. స్వరాష్ట్రానికి తీసుకురావడంలో గత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు. ఈ విషయమై త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుందామని, కొత్త ప్రభుత్వం నాల్గవ తరగతి ఉద్యోగులకు అండగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నగర శాఖ అధ్యక్షులు లక్ష్మణ్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కోశాధికారి ధన్‌రాజ్, ప్రచార కార్యదర్శి జి.శ్రీనివాస్, నగర శాఖ కార్యదర్శి అతీక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు అండగా టీఎన్జీఓస్ యూనియన్


ఉమార్‌ఖాన్‌ను సన్మానిస్తున్న డాక్టర్ ఎస్ఎం ముజీబ్ హుస్సేని

అబిడ్స్: ఉద్యోగులకు అండగా హైదరాబాద్ టీఎన్జీఓస్ యూనియన్ అన్నివిధాల సహకారాలు అందిస్తుందని జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎస్ఎం.ముజీబ్ హుస్సేనీ అన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగులకు తాము అండగా నిలిచి వారి సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. గఘన్‌విహార్‌లోని యూనియన్ కార్యాలయంలో టీఎన్జీఓస్ హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉమార్‌ఖాన్‌ను ఎస్ఎం.ముజీబ్ హుస్సేనీ సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు టి.పర్వతాలు, రమణారెడ్డి, కేఆర్.రాజ్‌కుమార్, కుర్రాడి శ్రీనివాస్, నరేష్‌కుమార్, బొల్లిగిద్ద శంకర్, వైదిక్ శాస్త్రీ, శ్రీధర్‌నాయుడు, మహ్మద్ అబ్దుల్ వహీద్, మిత్రులు రామకృష్ణారెడ్డి, సయ్యద్ మహ్మద్ కమ్రాన్ పాల్గొన్నారు.

'బీసీల కులగణన జరగడం దేశంలోనే రికార్డు'


మాట్లాడుతున్న గౌరీ సతీష్, చనగాని దయాకర్‌గౌడ్

అబిడ్స్: బీసీల కులగణన జరుపుతామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రకటించడం దేశంలోనే రికార్డు అని టీపీసీసీ అధికార ప్రతినిధులు గౌరీ సతీష్, చనగాని దయాకర్ గౌడ్ పేర్కొన్నారు. పదేళ్ల పాటు మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాల్లో దగాపడ్డ బీసీలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో న్యాయం జరుగుతుందన్నారు. శనివారం వారు విలేకర్ల మాట్లాడుతూ.. బీసీ కులగణన వెంటనే చేపట్టి వారికి అన్నివిధాల కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం ప్రకటించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేశం మొత్తం మీద బీసీల సంక్షేమం, బీసీల అభివృద్ధి, బీసీల ప్రగతి కేవలం తెలంగాణలో జరుగుతుందని గౌరీ సతీష్, చనగాని దయాకర్ గౌడ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాల లాభం చేకూరుతుందని వారన్నారు.

కోఠి గుజరాతి గల్లీలో అగ్నిప్రమాదం



సుల్తాన్‌బజార్: షార్ట్ సర్క్యూట్‌తో ఓ సీసీ కెమెరాల ఎలక్ట్రానిక్ దుకాణం అగ్నికి ఆహుతి అయిన ఘటన శనివారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ ముత్తు తెలిపిన వివరాల ప్రకారం..హిమాయత్‌నగర్‌కు చెందిన అభిషేక్ అగర్వాల్ కొంత కాలంగా కోఠి గుజరాతి గల్లీలో జేఎండీ ఎలక్ట్రానిక్స్ పేరిట సీసీ కెమెరాలు, వాటి పరికరాలు విక్రయిస్తున్నాడు. దుకాణంలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడడంతో ఒక్కసారిగా దట్టమైన పొగలు వ్యాపించాయి. ఈ సమాచారం తెలుసుకున్న సుల్తాన్ బజార్ పోలీసులు గౌలిగూడ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో హుటాహుటీన అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు రూ.7లక్షల మేరకు ఆస్తినష్టం సంభవించిందని పోలీసులు అంచనా వేస్తున్నారు.

ఆధ్యాత్మిక విలువలకు నిలయం

మదర్సాలు


మదర్సాలో చదువుకుంటున్న విద్యార్థులు

గోల్కొండ: మదర్సాలు ఆధ్యాత్మిక, నైతిక విలువలకు, విద్యాబోధనకు ప్రతీకగా నిలుస్తున్నాయి. మదర్సాలలో పురాన గ్రంథాన్ని చదివించడంతో పాటు కంఠస్తం కూడా చేయిస్తారు. ప్రతిఒక్కరూ దైవాన్ని పవిత్రంగా భావిస్తూ దైవసన్నిదిలో ప్రతి నిత్యం ప్రార్థనలు చేసేలా బోధిస్తారు. అంతేకాకుండా పెద్దలు, తల్లిదండ్రుల పట్ల పిల్లల బాధ్యతలను కూడా బోధిస్తారు. దేశభక్తితో పాటు గురు భక్తి ప్రాముఖ్యతను కూడా ఇందులో వివరిస్తారు. సమాజం పట్ల తమ బాధ్యతలను గుర్తు చేస్తూ వాటిని ఏ విధంగా నెరవేర్చాలన్న విషయాలను కూడా బోధిస్తారు.

మదర్సాలు రెండు రకాలు..

మదర్సాలు రెండు రకాలుగా కొనసాగుతున్నాయి. నగరంలో మదర్సాలు పూర్తిస్థాయి మదర్సాలు, సాయంత్రం మదర్సాలుగా పని చేస్తున్నాయి. పూర్తిస్థాయి మదర్సాలో ఖురాన్ గ్రంథాన్ని కంఠస్తం చేయించడంతో పాటు ఇతర ఇస్లామిక్ గ్రంథాలను బోధిస్తారు. ఈ మదర్సాలలో విద్యను పూర్తి చేసిన వారు ఆఫిజ్, ముక్తి తదితర సర్టిఫికెట్లు పొందుతారు. ఈ విధంగా అరబిక్ విద్యలో సర్టిఫికెట్లు పొందిన వారికి ఉపాధి అవకాశాలు కూడా మెండుగా ఉంటాయి. మరోవైపు సాయంత్రం నడిచే మదర్సాలలో కేవలం గంట నుంచి రెండు గంటల పాటు ఖురాన్ గ్రంథం, నమాజ్ చేసే విధానం, వివిధ రకాల దువా నేర్పిస్తారు. పాఠశాలల వేళల తర్వాత సాయంత్రం 5.30 నుంచి 7 గంటల వరకు ఈ మదర్సాలు పని చేస్తాయి. గోల్కొండ, మెహిదీపట్నం, అహ్మద్ నగర్, లంగర్‌హౌస్ తదితర ప్రాంతాల్లో దశాబ్దాల నుంచి సాయంత్రం మదర్సాలు కొనసాగుతూ వస్తున్నాయి. అయితే ఈ రెండు రకాల మదర్సాలలో పూర్తిస్థాయి మదర్సాలు నామ మాత్రం ఫీజును వసూలు చేస్తుండగా సాయంత్రం మదర్సాలలో ఎటువంటి ఫీజు ఉండదు.

క్రమశిక్షణకు మారుపేరు..



మదర్సాలు క్రమశిక్షణకు మారుపేరు. ఖురాన్‌తో పాటు ఇంకా ఎన్నో ఆధ్యాత్మిక విషయాలు ఇక్కడ బోధించబడుతున్నాయి. దేశానికి ప్రథమ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరంపై పిల్లలకు సవివరంగా వివరిస్తాం. తల్లిదండ్రులను, గురువులను ఏ విధంగా గౌరవించాలో కూడా బోధిస్తాం.

– మౌలానా ఖారీ సయ్యద్ మతీన్ అలీషా ఖాద్రి

అబిడ్స్ 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా విద్యాధర్



అబిడ్స్: జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌గా ఎస్.విద్యాధర్ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన డి.బాలయ్యను నకిరేకల్ కమిషనర్‌గా బదిలీ చేసి ఆయన స్థానంలో గజ్వేల్ కమిషనర్‌గా పని చేసిన ఎస్.విద్యాధర్‌ను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యాధర్ పదవీ బాధ్యతలను స్వీకరించి సర్కిల్ కార్యాలయం పరిధిలోని పారిశుద్ధ్య పనులు, ఇతర అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. అంతేకాకుండా ఆస్తిపన్ను గడువు తేదీ దగ్గర పడుతుండడంతో పన్ను వసూలు టార్గెట్ పూర్తి చేసేందుకు అవసరమైన ప్రణాళికలపై అధికారులు, సిబ్బందితో చర్చించారు. విద్యాధర్ మాట్లాడుతూ..ప్రజలకు మెరుగైన పౌర వసతులను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు.

ఉచిత దంత వైద్య శిబిరం



విజయనగర్‌కాలనీ: దంత సంరక్షణ పాఠశాల స్థాయి నుంచే అలవర్చుకోవాలని నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ గోపాల్‌రెడ్డి, ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్ట్ స్మైల్స్ క్లీనిక్ ఆధ్వర్యంలో శనివారం విజయనగర్‌కాలనీ నారాయణ ఈ టెక్నో పాఠశాలలో ఉచిత దంత శిబిరాన్ని నిర్వహించి విద్యార్థులకు కావాల్సిన సలహాలు, సూచనలు అందజేశారు. దంత సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్యకరమైన దంతాలు ఉండేందుకు పౌష్టికాహారం, దాని ప్రాధాన్యతనున తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నవీన్‌కుమార్, ప్రిన్సిపాల్ నౌషీర్ ఖాతూన్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

హరియాణాలో కురుమ సంఘం భవన నిర్మాణానికి కృషి


బండారు దత్తాత్రేయకు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం

అఫ్జల్‌గంజ్: హరియాణలో కురుమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించేందుకు కృషి చేస్తానని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం ముస్లింజంగ్ పూల్ వంతెన వద్ద గల రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగెట్స్–2024 ముఖ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసగించారు. హరియాణాలో కురుమ అకాడమిక్ హాస్టల్ భవనం కోసం స్థలం కావాలని ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం విజ్ఞప్తి చేశారని, ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కర్ణాటక మాజీ మంత్రి హెచ్ఎం రేవన్న మాట్లాడుతూ..దేశంలోని వివిధ రాష్ట్రాలల్లో 12 కోట్ల మంది కురుమలు ఉన్నారని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కురుమలను పిలుచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏహెచ్ విశ్వనాథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూరుగడ్డ నాగేష్, క్యామ మల్లేషం, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ, ఉపాధ్యక్షులు రెక్కాల కొండల్రాజ్, కొలుపుల నరసింహా, కోశాధికారి కట్టా మల్లేషం పాల్గొన్నారు.

మజ్లిస్ నాయకులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి


మజ్లిస్ నాయకులతో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: మజ్లిస్ నాయకులు, మజ్లిస్ ఏరియా కమిటీల సభ్యులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. శనివారం ఉదయం ఆయన టోలిచౌకీ మెరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో మజ్లిస్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మజ్లిస్ నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. బస్తీలు, కాలనీల్లో ప్రతినిత్యం ఏదో ఒక సమస్య ఉంటుందని అయితే పలు సమస్యలు ఎక్కువ కాలం ఉండి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని ఆయన అన్నారు. మజ్లిస్ నాయకులు తమతమ ఏరియాలలో ఎప్పటికప్పుడు క్రియాశీలకంగా ఉండాలని ఆయన సూచించారు. ఎండి లైన్స్ చౌరస్తా, కంపెనీ బాగ్, టోలిచౌకీ–తూమ్స్‌రోడ్ తదితర ప్రాంతాల్లో భారీ తవ్వకాలు జరుగుతున్నాయని ఇవి దాదాపు పూర్తి కావచ్చాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బాస్ హుస్సేన్, మజీద్‌ఖాన్ తదితరులున్నారు.

ఘనంగా అగ్ని సోలార్ వార్షికోత్సవం


వేడుకల్లో అగ్నిసోలార్ ఉద్యోగులు

గన్‌ఫౌండ్రీ: రాబోయే రోజుల్లో పునరుత్పాదక శక్తితో నడిచే ప్రకాశవంతమైన అగ్నిసోలార్‌ను నిర్మిస్తామని సంస్థ డీజీఎంఎస్ విశ్రాంత డైరెక్టర్ జి.ప్రసాదరావు అన్నారు. శనివారం హైదర్‌గూడలోని ఓ భవనంలో అగ్నిసోలార్ 11వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాబోయే ఐదేళ్లలో స్థిరమైన వృద్ధి పట్ల అగ్ని సోలార్ నిబంధతను కలిగి ఉందని తెలిపారు. అగ్ని సోలార్ ఎండీ ప్రసన్నేశ్వర్‌రావు మాట్లాడుతూ..2029 ఆర్థిక సంవత్సరం నాటికి రూ.1000 కోట్ల ఆదాయ మైలురాయి లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీ ఎనర్జీ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ ఏవీఎల్.రావు, ప్రొఫెసర్ ఎస్.రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన తీర్మానం చారిత్రాత్మక నిర్ణయం


పాలాభిషేకం చేస్తున్న కుమారస్వామి, ఆళ్ల రామకృష్ణ తదితరులు

గన్‌ఫౌండ్రీ: తెలంగాణలో సకలజనుల సమగ్ర కులగణన నిర్వహించే బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంపై జాతీయ బీసీ దళ్ అధ్యక్షుడు డి.కుమారస్వామి, ఓబీసీ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణలు హర్షం వ్యక్తం చేశారు. శనివారం బషీర్‌బాగ్ చౌరస్తాలో బీసీదళ్ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..అసెంబ్లీలో కులగణన తీర్మానం చారిత్రాత్మక నిర్ణయమని అభివర్ణించారు. ఈ బిల్లు వల్ల సకలజనుల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ స్థితిగతులపై కచ్చితమైన సమాచారం వస్తుందన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లు విద్యార్థుల ప్రతిభకు వేదికలు


టోలిచౌకీ రవీంద్రభారతీ స్కూల్‌లో జరిగిన సైన్స్ ఎక్స్‌పోను తిలకిస్తున్న దృశ్యం

గోల్కొండ: సైన్స్ ఎగ్జిబిషన్‌లు విద్యార్థుల ప్రతిభకు వేదికలని న్యాయమూర్తి అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. శనివారం టోలిచౌకీ సూర్యనగర్ కాలనీలోని రవీంద్ర భారతీ పాఠశాలలో ఆయన మెజిస్ట్రేట్ ఖాజా నసీరుద్దీన్‌తో కలిసి సైన్స్ ఎక్స్‌పోను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి విద్యార్థులు ఎంతో శ్రమించి తయారు చేసిన సైన్స్ నమూనాలను చూశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సరైన దిశానిర్దేశం చేస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. న్యాయమూర్తి ఖాజా నజీరుద్దీన్ మాట్లాడుతూ..మానవ హక్కుల పరిరక్షణ నేడు ఎంతో ముఖ్య విషయంగా మారిందని మానవ హక్కులు, వాటి పరిరక్షణ కోసం ఉన్న చట్టాలు విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రభారతీ పాఠశాలలో మెహిదీపట్నం జోన్ డీన్ ప్రియామనీష్, పాఠశాల ప్రిన్సిపాల్ శశికళ, సిదాయత్ అలీఖాన్ తదితరులున్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీలకు పెద్దపీట


షబ్బీర్‌అలీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఇమ్రాన్ ఆలీఖాన్

గోల్కొండ: కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. శనివారం యూత్ కాంగ్రెస్ నాయకుడు ఇమ్రాన్ ఆలీఖాన్, లడ్డూ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. పదేళ్లుగా రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం తనకు తాను సెక్యులర్ ప్రభుత్వంగా చెప్పుకుందని అయితే ముస్లింలు, ఇతర మైనార్టీల కోసం ఆ ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను బంగారు తెలంగాణగా మార్చగల సత్తా ఉన్న నాయకుడని అందువల్లే ప్రజలు ఆయనను నమ్మి కాంగ్రెస్‌ను గెలిపించారన్నారు.

వైభవంగా సరస్వతి విగ్రహ నిమజ్జనం


గాజుల అంజయ్యను సన్మానిస్తున్న బెంగాలీ అసోసియేషన్ మహిళా ప్రతినిధులు

చార్మినార్: మీరాలం మండి బెంగాలీ అసోసియేషన్ మహిళా భక్తుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన ప్రత్యేక పూజల అనంతరం బెంగాలీలు శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సరస్వతి విగ్రహాన్ని భాజా భజంత్రీల నడుమ నిమజ్జనోత్సవ ఊరేగింపు నిర్వహించారు. నిమజ్జనోత్సవాల్లో భాగంగా సరస్వతి విగ్రహాన్ని చార్మినార్ మీదుగా ట్యాంక్‌బండ్‌కు సామూహిక ఊరేగింపుగా తరలించి విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్ జలాలలో నిమజ్జనం చేశారు. మీరాలం మండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఈ నిమజ్జనోత్సవ సామూహిక ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మౌసంబీ బేరా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ఊరేగింపు



గోల్కొండ: ఉప్పర్ బస్తీలోని బాలాంజనేయ భక్త సమాజంలో శనివారం విగ్రహాల ఊరేగింపు వైభవంగా జరిగింది. గణపతి, సుబ్రహ్మణ్య స్వామి, విసాలాక్షి, మరకత శివలింగం, నంది విగ్రహాల ఊరేగింపును పురవీధుల్లో ఊరేగించారు. దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠాపన ఈనెల 19న సోమవారం నిర్వహించనున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు రాచకొండ గోపీసాగర్ అన్నారు. ఊరేగింపులో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.వాసుదేవ్, కోశాధికారి ఎస్.భీష్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచకొండ రక్షిత్‌సాగర్ పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్‌లో బహుమతుల ప్రదానం



ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌కు బహుమతి అందజేస్తున్న వనం సత్యేందర్, హన్మంతరావు

అబిడ్స్: ఎగ్జిబిషన్‌లో పలు రంగాల్లో సేవలందించిన వారికి బహుమతులు అందజేసి అభినందించారు. శనివారం ఎగ్జిబిషన్‌లో జరిగిన వ్యాలిడేటరీ ఫంక్షన్‌లో ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, అమ్యూజ్‌మెంట్ విభాగం, ఇతర పలు విభాగాల్లో సేవలందించిన వారికి ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు వనం సత్యేందర్, కార్యదర్శి హన్మంతరావు, కోశాధికారి రాజేందర్‌కుమార్, సంయుక్త కార్యదర్శి చంద్రజిత్ సింగ్ బహుమతులు అందజేసి ప్రశంసించారు. ఈ వేడుకల్లో ఎగ్జిబిషన్ సొసైటీ ప్రతినిధులు హరినాథ్ రెడ్డి, వనం వీరేందర్, వనం వరుణ్, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ గంగాదర్, అనిల్ మిశ్ర, ఆదిత్యమార్గం తదితరులు పాల్గొన్నారు.

మీరాలంమండి ఆలయ కమిటీ సంయుక్త కార్యదర్శి నర్సింగ్‌రావు మృతి


నర్సింగ్‌రావు (ఫైల్)

చార్మినార్: మీరాలంమండి మహంకాళేశ్వర ఆలయ కమిటీ సంయుక్త కార్యదర్శి కె.నర్సింగ్‌రావు (50) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందగా.. ఆయన అంత్యక్రియలు శనివారం సైదాబాద్ ఎర్రకుంటలో ముగిశాయి. ఆలయ కమిటీ చైర్మన్ గాజుల అంజయ్య ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఆలయ కమిటీ తరపున ఆయన అకాల మృతికి సంతాపం తెలిపి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

నాడు దుర్గంధం..నేడు పరిశుభ్రం



చెత్తాచెదారంతో నిండిన ప్రదేశం

శాలిబండ: దారుషిఫా ఎక్స్ రోడ్డులోని నింబూ పాయింట్ సమీపంలోని చెత్త పాయింట్ పెద్ద ఎత్తున చెత్తాచెదారం డంపింగ్ చేయడంతో పాటు స్థానికంగా మూత్రవిసర్జన చేయడంతో దుర్గంధం మారింది. ఈ చెత్త డంపింగ్ యార్డు నుంచి వస్తున్న దుర్వాసనతో తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని..ఇక్కడ నుంచి చెత్త డంపింగ్ యార్డును తొలగించాలని స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులను కోరారు. జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ ఎల్.సరిత చెత్త పాయింట్‌ను పరిశీలించి అక్కడ ప్రజలకు కలుగుతున్న ఇబ్బందుల దృష్ట్యా తొలగించారు. దీంతో ఆ ప్రాంతమంతా పరిశుభ్రంగా తయారయ్యింది. ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ దుర్గా ప్రసాద్, ఎస్ఎఫ్ఏ ఎల్.ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.



పరిశుభ్రంగా మారిన ప్రదేశం

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు


కార్వాన్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..


చార్మినార్ కట్టడం వద్ద..మహ్మద్ సలావుద్దీన్ లోధీ


వేడుకల్లో మాజీ మంత్రి తలసాని, గడ్డం శ్రీనివాస్ యాదవ్

గోల్కొండ: బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు టి.జీవన్‌సింగ్ అన్నారు. శనివారం కార్వాన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ముత్యాల భాస్కర్ ఆధ్వర్యంలో కార్వాన్ బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీధర్‌సాగర్, సుకన్య, ప్రేమ్ కుమార్, జహంగీర్, చంద్రశేఖర్, మంజుల, రవి, సంతోష్ ఉన్నారు.

గోషామహల్‌లో..

అబిడ్స్: మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. శనివారం మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని పిల్లలకు పలు బహుమతులు అందజేశారు.

జియాగూడలో..

జియాగూడ: కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను జియాగూడలోని పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం దుర్గానగర్‌లో గల భారత అభ్యుదయ ఉన్నత పాఠశాల, డోర్‌బస్తీలోని గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూళ్లలో గల విద్యార్థులకు లాంగ్ నోట్ పుస్తకాలు, పెన్నులను అందజేశారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు నరహరిచారి, సీనియర్ నాయకుడు రంగపరందాములు, గ్రేటర్ నాయకుడు శ్రీనివాస్ గుప్తా, కార్వాన్ అసెంబ్లీ యూత్ అధ్యక్షుడు మంగి కిశోర్‌కుమార్, డివిజన్ మాజీ అధ్యక్షుడు జడల మోహన్, హేమంత్‌రాజ్, దేవేందర్ సాగర్, శంభు, ప్రకాష్ పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దే..

చార్మినార్: తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనని బీఆర్ఎస్ చార్మినార్ శాసన సభ నియోజకవర్గం ఇన్‌చార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం చార్మినార్ కట్టడం వద్ద కేక్ కట్ చేసిన ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు తినిపించారు. నాయకులు మహ్మద్ వహీద్,ఎం.విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఆసిఫ్‌నగర్‌లో..

విజయనగర్‌కాలనీ: కేసీఆర్ జన్మదిన వేడుకలను ఆసిఫ్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. డివిజన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సీహెచ్. లక్ష్మీనారాయణ, శీలం బాల్‌చందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. రేణేశ్వర్ గౌడ్, జి.వెంకటేష్‌గౌడ్, చిరంజీవి, కృష్ణాగౌడ్, జి.అశోక్ నాయీ తదితరులు పాల్గొన్నారు.


దోర్‌బస్తీ గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌లో..


ఆసిఫ్‌నగర్‌లో.. లక్ష్మీనారాయణ, బాల్‌చందర్ తదితరులు

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684